విలేకర్లు కావలెను
తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో
అది తక్కువ సమయంలో ప్రజాధరణ పొందుతున్న
మన ప్రజాశక్తి తెలుగు దినపత్రికలో
అనుభవం, ఆసక్తిగల విలేకర్లు కావలెను
ఎటువంటి టార్గెట్లు లేవు
జిల్లా స్టాఫ్ రిపోర్టర్
నియోజకవర్గ ఆర్.సి
మండల రిపోర్టర్
సంప్రదించండి : 9030320743

తెలుగు దినపత్రిక
# మన ప్రజాశక్తి
ప్రజాగళమే.. మా కలం
www. ManaPrajasakti.com
తెలంగాణ\ ఆంధ్రప్రదేశ్




నల్గొండ | ఆదివారం | 19-4-2026 | ఎడిటర్: మెరుగు. భరత్ కుమార్ | సంపుటి: 1 | సంచిక:191 | పేజీలు: 8 | వెల: రూ.4/-

## దేశానికి మేలు చేసే ప్రతి సంస్కరణను
# కాంగ్రెస్ అడ్డుకుంటుంది



- నిన్న లోక్ సభలో వీగిపోయిన రాజ్యాంగ సవరణ బిల్లు
- మహిళా రిజర్వేషన్లకు చుక్కెదురు
- నేడు జాతిని ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాని మోదీ
- ఈ పాపంలో కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, ఎస్పీ ప్రధాన దోషులని తీవ్ర విమర్శ
- సంఖ్యాబలం తక్కువగా ఉన్నా మహిళా రిజర్వేషన్ కోసం పోరాటం ఆపబోమని స్పష్టీకరణ
- విపక్షాలకు మహిళలు ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని వ్యాఖ్య

**న్యూఢిల్లీ,ఏప్రిల్18**

భారత రాజకీయాల్లో మహిళలకు చారిత్రక సాధికారత కల్పించేందుకు ఉద్దేశించిన 'నారీ శక్తి వందన్' సవరణను కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు "గర్భంలోనే చంపేశాయని" ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. లోక్‌సభలో ఈ బిల్లు వీగిపోవడంపై శనివారం సాయంత్రం జాతిని ఉద్దేశించి ప్రసంగించిన ఆయన, ఇది కేవలం బిల్లు ఓటమి కాదని, భారత మహిళల ఆకాంక్షలపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ఈ చారిత్రక తప్పిదంలో కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే పక్షాలదే ప్రధాన పాపమని నేరుగా ఆరోపించారు.ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. ఈ పరిణామం తనను తీవ్రంగా బాధించిందని, మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం భ్రూణహత్యతో సమానమని ఆవేదన వ్యక్తం చేశారు. "ఈ సవరణ ఎవరి హక్కులనూ హరించడానికి కాదు. దేశ జనాభాలో సగభాగమైన మహిళలకు దశాబ్దాలుగా నిరాకరించిన హక్కులను అందించడానికే. మేం నిజాయతీతో, స్పష్టమైన ఉద్దేశంతో చేసిన ఈ పవిత్ర మహాయజ్ఞాన్ని విపక్షాలు అడ్డుకున్నాయి" అని మోదీ అన్నారు. 21వ శతాబ్దంలో భారత మహిళలకు కొత్త అవకాశాలు కల్పించి, వారి పురోగతికి అడ్డంకులను తొలగించేందుకే ఈ చట్టాన్ని తీసుకొచ్చామని వివరించారు. దేశాభివృద్ధిలో మహిళలను నిజమైన భాగస్వాములుగా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.కాంగ్రెస్‌కు మహిళా రిజర్వేషన్లపై మొదటి నుంచి వ్యతిరేకతే ఉందని, గతంలో జరిగిన ప్రయత్నాలను కూడా ఆ పార్టీ అడ్డుకున్న చరిత్రను ప్రధాని గుర్తుచేశారు. "ఈసారి కూడా తప్పుడు వాదనలు, పక్కదారి పట్టించే ఎత్తుగడలతో చట్టాన్ని అడ్డుకున్నారు. ఈ చర్యలతో ఆ పార్టీలు భారత మహిళల ముందు తమ నిజ స్వరూపాన్ని బయటపెట్టుకున్నాయి.దశాబ్దాల నాటి తప్పులను సరిదిద్దుకునేందుకు వచ్చిన అవకాశాన్ని కాంగ్రెస్ జారవిడుచుకుంది" అని విమర్శించారు. కుటుంబ పార్టీలైన కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీలు మహిళలు రాజకీయంగా ఎదగడాన్ని సహించలేవని ఆరోపించారు.



- దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత నేను తీసుకుంటా: సీఎం రేవంత్ రెడ్డి
- 2023 నాటి మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెడితే ఇండియా కూటమి మద్దతిస్తుందని హామీ

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్
# వ్యతిరేకమన్నది అబద్ధం

**హైదరాబాద్,ఏప్రిల్18**

2023 నాటి మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడితే, దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యతను తాను తీసుకుంటానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల లోపు నాటి మహిళా రిజర్వేషన్‌ను అమలు చేస్తే మద్దతిచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకమన్నది అబద్ధమని పేర్కొన్నారు.ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం కాంగ్రెస్ పెద్దలను కలిసి బిల్లు వీగిపోయినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్ సభలో వీగిపోవడంతో దేశానికి పెద్ద ప్రమాదం తప్పిందని వ్యాఖ్యానించారు. బిల్లు వీగిపోవడం రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాలకు జరిగిన ఓటమి అని అభివర్ణించారు.ఎన్డీయే మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేసిందని ఆరోపించారు. దక్షిణ భారతదేశానికి జరిగే అన్యాయాన్ని అడ్డుకుంటామని అన్నారు. మహిళా రిజర్వేషన్లను చిన్న సవరణలతో అమలు చేయవచ్చని అన్నారు. బీజేపీకి 400కు పైగా సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చేదని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని పునరుద్ఘాటించారు.సోమవారం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ఏర్పాటు చేసి కేవలం మహిళా రిజర్వేషన్ బిల్లును మాత్రమే పెడితే ఇండియా కూటమి ఏకగ్రీవంగా మద్దతిచ్చేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత తనదేనని తెలిపారు. మహిళా రిజర్వేషన్లలో కూడా ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ కోటాలు ఉండాలని కోరారు. డీలిమిటేషన్ పేరుతో ఉత్తరాది, దక్షిణాది మధ్య చిచ్చుపెట్టవద్దని ముఖ్యమంత్రి కోరారు. డీలిమిటేషన్ పేరుతో లోక్ సభ సీట్లను 850కి పెంచి బీజేపీ శాశ్వతంగా అధికారంలో ఉండాలనే కుట్ర చేసిందని ఆరోపించారు.

## కాంగ్రెస్ పార్టీ
# చారిత్రక తప్పిదం

- కాంగ్రెస్ చారిత్రక తప్పిదం..
- మహిళలకు కాంగ్రెస్ మరోసారి అన్యాయం
- మహిళల ఉత్సాహంపై నీళ్లు చల్లారు.
- మహిళల ఉత్సాహంపై నీళ్లు



**న్యూఢిల్లీ,ఏప్రిల్18,**

కాంగ్రెస్ పార్టీ మహిళలకు మరోసారి అన్యాయం చేసిందని ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డిఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన జరగాలని గతంలో చేసిన చట్టంలోనే ఉందని కిషన్ రెడ్డి వెల్లడించారు. దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం జరిగేలా మంచి ఫార్ములాను మోదీ తీసుకువచ్చారని వివరించారు.బిల్లును అడ్డుకుని కాంగ్రెస్ పార్టీ(చారిత్రక తప్పిదం చేసిందని ధ్వజమెత్తారు. వరసగా ఎన్నికల్లో ఓడిపోతున్నామనే నిరాశ, నిస్పృహ కాంగ్రెస్ లో కనిపిస్తోందని పేర్కొన్నారు. మహిళలు, దక్షిణాది రాష్ట్రాలకు మేలు జరిగే బిల్లును అడ్డుకుని తప్పు చేశారని తెలిపారు. రాజకీయాల్లోకి రావాలనుకునే మహిళల ఉత్సాహంపై నీళ్లు చల్లారని కిషన్ రెడ్డి మండిపడ్డారు.



కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు
# శుభవార్త

- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు 2 శాతం డీఏ పెంపు
- ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్

**న్యూఢిల్లీ,ఏప్రిల్18,**

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరటనిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన నేడు సమావేశమైన కేంద్ర కేబినెట్, ఉద్యోగుల కరవు భత్యం (డీఏ)ను 2 శాతం పెంచేందుకు ఆమోదం తెలిపింది.

## సింహం బయటకు వస్తుంటే గుంటనక్కల గుండెల్లో
# దడ పుడుతోంది

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

- కేసీఆర్ సభకు వస్తున్నారని తెలిసి ప్రభుత్వం కుట్రలకు తెరలేపుతోందని విమర్శ
- కేసీఆర్ జగిత్యాల వస్తున్నారనగానే రేవంత్ రెడ్డి మేడిగడ్డ పర్యటనకు వెళుతున్నారని ఆగ్రహం
- కేసీఆర్ సభ అనేసరికి రోడ్డును తవ్వుతున్నారని విమర్శ



**హైదరాబాద్,ఏప్రిల్18)**

సింహం బయటకు వస్తుందంటే గుంటనక్కల గుండెల్లో దడ పుడుతుందని, అందుకే కేసీఆర్ జగిత్యాలలో బహిరంగ సభకు వస్తున్నారంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో కుట్రలకు తెరలేపుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. జగిత్యాలలో మాజీ మంత్రి జీవన్ రెడ్డిని కేటీఆర్, హరీశ్ రావులు కలిశారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ సభ పెడతానంటే అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు.రేవంత్ రెడ్డి చాలా సిల్లీ పాలిటిక్స్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ జగిత్యాల సభకు వస్తున్నారంటే రేవంత్ రెడ్డి మేడిగడ్డకు వెళుతున్నారని అన్నారు. రెండున్నరేళ్లలో మేడిగడ్డ వెళ్లేందుకు ముఖ్యమంత్రికి సమయం లేదా అని ప్రశ్నించారు. ఇక్కడ కేసీఆర్ కీలక బహిరంగ సభ జరుగుతుంటే టీవీలల్లో కేసీఆర్‌తో పాటు తన మేడిగడ్డ పర్యటన కూడా చూపించాలని, అలాగే పత్రికల్లో పతాక శీర్షికన కేసీఆర్‌తో పాటు తన వార్త రావాలనే చిల్లర ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారని ఆరోపించారు.




మెటాలో మళ్లీ
# ఉద్యోగాల కోత

- మే 20న తొలి విడత లేఆఫ్స్‌కు సిద్ధమైన సోషల్ మీడియా దిగ్గజం మెటా

**ఇంటర్నెట్ డెస్క్,ఏప్రిల్18**

సోషల్ మీడియా దిగ్గజం, ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా మరోసారి భారీ ఉద్యోగాల కోతకు సిద్ధమవుతోంది. ఈ ఏడాది చేపట్టనున్న తొలగింపుల ప్రక్రియలో భాగంగా తొలి విడత లేఆఫ్స్‌ను మే 20న నిర్వహించనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.



దిగజారిన భారత
# ఆర్థిక ర్యాంకు

- ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ స్థానాన్ని కోల్పోయిన భారత్

**న్యూఢిల్లీ,ఏప్రిల్18,**

ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్, తాజాగా రెండు స్థానాలు దిగజారి ఆరవ ర్యాంకుకు పడిపోయింది. అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం జపాన్, బ్రిటన్‌లు భారత్‌ను అధిగమించి వరుసగా నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచాయి.

## బిల్లు పాసయ్యే వరకు
# దేశవ్యాప్తంగా ఉద్యమిస్తాం

- రాష్ట్రంలో పేరుకుపోయిన చెత్తను జూన్ నాటికి తొలగిస్తామని హామీ
- నిడదవోలులో పలు శాఖల అధికారుల పనితీరుపై ఐవీఆర్ఎస్ డేటాతో సమీక్ష

**అమరావతి,ఏప్రిల్18,**


తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో ముఖ్యమంత్రి చంద్రబాబు కాంగ్రెస్, దాని మిత్రపక్షాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన బిల్లును విపక్షాలు అడ్డుకోవడం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజని ఆయన అభివర్ణించారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, మహిళా రిజర్వేషన్ సాధన కోసం నిడదవోలు నుంచే ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నామని, ఇది దేశవ్యాప్తమవుతుందని ప్రకటించారు.మహిళలకు దక్కాల్సిన హక్కును కాలరాసిన కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.



# హర్మూజ్ మళ్లీ మూసివేత

**అమెరికా నేవీ దిగ్బంధనం కొనసాగించడమే కారణమని ఆరోపణ**

**ఇంటర్నెట్ డెస్క్,ఏప్రిల్18**



అమెరికాతో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ సంచలన నిర్ణయం తీసుకుంది. వ్యూహాత్మకమైన హర్మూజ్ జలసంధిని మళ్లీ మూసివేసింది. హర్మూజ్ పై మళ్లీ కఠిన నియంత్రణ విధిస్తున్నట్లు నేడు ఓ ప్రకటనలో తెలిపింది.

# రిలయన్స్ షాపింగ్ మాల్ లో వస్తువులన్నీ గడువు తీరినవే









## అధికారులకు పిర్యాదు చేసినా చర్యలు శూన్యం

మన ప్రజాశక్తి ఆలేరు మండలం ఏప్రిల్ 18.2026

అదొక జిల్లా కేంద్రం, అక్కడొక రిలయన్స్ సంస్థ పెద్ద షాపింగ్ మాల్, వినియోగదారులకు అక్కడ అన్ని రకాల వస్తువులు దొరుకుతాయి. అంతవరకు బాగానే ఉంది. కానీ అసలు సమస్య ఏంటంటే అక్కడ ఉన్న వస్తువులన్నీ గడువు మీరినవే ఉంటాయి. ఎంత చదువుకున్న వారైనా ఆ వస్తువులు కొనాల్సిందే, ఎవరైనా షాపింగ్ మాల్ యాజమాన్యం ను అడిగితే.. చాలా సింపుల్ గా "సారీ చూసుకోలేదు వేరేది తీసుకోండి" అంటారు. గడువు తీరిన వస్తువులను ప్రజలకు అంటగట్టి, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రిలయన్స్ సంస్థ ఆగడాలు రోజురోజుకూ ఎక్కువ అవుతున్నాయి డబ్బులు ఖర్చు పెట్టి మరీ రోగాలు కొనాల్సిన గత్యంతరం వినియోగదారులకు పట్టింది.పాల డబ్బాలు మొదలుకొని ప్రతి వస్తువు అక్కడ గడువు మీరినవే ఉంటాయి. ఎప్రిల్ మాసంలోనే మూడు ఫిర్యాదులు వచ్చాయి. అయినా ఆ షాపింగ్ మాల్ యాజమాన్య వైఖరి మారడం లేదు. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు రిలయన్స్ సంస్థ షాపింగ్ మాల్ పై ఆకస్మికంగా తనిఖీ చేసి, తగిన చర్యలు తీసుకోవాలని వినియోగదారుల హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేస్తున్నారు. రిలయన్స్ సంస్థ షాపింగ్ మాల్ లో చాలా వరకు గడువు తీరిన వస్తువులను అమ్మడం, అధికారులు పట్టించుకోకపోవడం వల్ల వినియోగదారులు ఆర్థికంగా, ఆరోగ్య పరంగా నష్టపోయే ప్రమాదం ఉంది. జిల్లా ఆహార భద్రత అధికారులు, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు

# రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

మన ప్రజాశక్తి ఆలేరు మండలం ఏప్రిల్ 18.2026




రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందనీ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ విమర్శించారు శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలో డివైఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం

అనంతరం ఆయన మాట్లాడారు ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా రంగారెడ్డి జిల్లా కేంద్రంగా నిర్వహించిన బహిరంగ సభలో యూత్ డిక్లరేషన్ పేరుతో రాజీవ్ యువ వికాస్ పథకాన్ని పగడ్బందీగా అమలు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు ఆ హామీలను నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు పథకంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి నిరుద్యోగ యువకునికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు యూత్ డిక్లరేషన్ లో పేర్కొన్న ఐదు అంశాలను అమలు చేస్తామని ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క హామీని కూడా అమలు చేయలేదని వెంకటేష్ అన్నారు రాష్ట్రంలో అనేక మంది నిరుద్యోగ యువత ఉద్యోగాలు, ఉపాధి లేక గ్రామాలలో హామలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని ప్రభుత్వ ప్రోత్సాహం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి రాజీవ్ యువ వికాస్ పథకాన్ని పగడ్బందీగా అమలు చేయాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగ యువతను సమీకరించి ఆందోళనలను చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వడ్డెమాన్ విప్లవ్, మొరిగాడి పృథ్వీ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

# విబిజి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి

## కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005ను పునరుద్దరించాలాని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు.

నల్లగొండ టౌన్,మన ప్రజాశక్తి, ఏప్రిల్ 18:

శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిఆర్ డిఎ పిడి శేఖర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు కావడం వలన వందలాది కుటుంబాలకు వ్యవసాయ పనులు లేని కాలంలో వంద రోజుల పని ద్వారా ఉపాధి పొందుతున్నారు. ఈ పనికి కావాల్సిన నిధులు కేంద్ర ప్రభుత్వమే 90శాతం భరించడం వలన గ్రామ పంచాయితీ సైన, రాష్ట్ర ప్రభుత్వం పైన ఏలాంటి ఆర్థిక భారం లేకుండా అభివృద్ధి పనులు అమలు చేసే అవకాశం ఇప్పటి వరకు ఉన్నది. దూర ప్రాంతాలకు వెళ్ళితే లోకల్ కిరాయిలు, త్రాగు నీటికి, . పనిముట్లు సాన పట్టుకోవడానికి ప్రత్యేకమైన అలవెన్సులు కూడా వేతనంతో పాటు కూలీలకు ఇచ్చేవారు. ఈ నిధులతో గ్రామంలో సిసి రోడ్లు, రైతు వేదికలు, కాకతీయమిషన్ పేరుతో చెరువులు బాగుచేసుకోవడం, పంచాయితీ, స్కూల్ బిల్డింగ్లు నిర్మాణంతో పాటు వ్యక్తి గత మరుగుదోడ్లు నిర్మాణాన్ని పేదలు చేసుకున్నారు. చదువుకున్న పిల్లలు మేట్లు, ఫీల్అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు వంటి ఉద్యోగాలు మన గ్రామంలో పొందినారు.కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విబి–జి రామ్ జి కొత్త చట్టం వలన పని దినాలు 125రోజులకు పెంచాము అని ప్రచారం చేస్తున్నారు. కానీ వాస్తవంగా దీనికి ఇచ్చే నిధులు బాధ్యత నుండి తప్పుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 40శాతం నిధులు భరించాలని నిర్ణయం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు ఇస్తేనే కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇవ్వడానికి అవకాశం ఉంది. లేకపోతే పని అగిపోతుంది. వ్యవసాయ సీజన్లో 60రోజుల పని ఆపాలని నిర్ణయం చేశారు. మహాత్మ గాంధీ గారి పేరును తోలగించారు. పైన పేర్కొన్న ఉద్యోగాలు, కూలీల అలవెన్సులు ఉంటాయి అనే గ్యారంటీ లేదు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కుటుంబాలకు, వాళ్ళు చెప్పిన పనులను మాత్రమే గ్రామ పంచాయితీలు పెట్టాలని నిర్ణయం చేశారు. కేంద్ర ప్రభుత్వ బ్యాంకులలో మాత్రమే కూలీల వేతనాలు వేస్తారట ఇంత ప్రమాధకరమైన ఈ చట్టాన్ని రద్దు చేసి




మన గ్రామ ప్రజలందరికీ ఉపయోగపడే పాత మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి అమలు చేయాలని పంచాయితీ తీర్మాణం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని విజ్ఞప్తి చేశారు పెండింగ్ బిల్లుల వెంటనే చెల్లించాలని, రెండు పూటల ఫోటోల విధానం రద్దు చేయాలని పనిచేసే చోట మంచి నీరు మెడికల్ కిట్టు,వార వారంపే స్లిప్స్ ఇవ్వాలని కోరుతూ ఏప్రిల్ 21 నుండి 25 వరకు అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బోజ్జ చిన్న వెంకులు, మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ, కంబాలపల్లి ఆనంద్ కత్తుల లింగస్వామి చింతపల్లి లూర్దు మారయ్య, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలు జయప్రదం చేయండి

నేరేడుచర్ల:-ఏప్రిల్ 18 మన ప్రజాశక్తి

సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

మే ఒకటవ తేదీన జరిగే ప్రపంచ కార్మిక దినోత్సవశీ వేడేను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు శనివారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల ముఖ్యుల సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ...

శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ప్రపంచ వ్యాప్తంగా మే ఒకటవ తేదీ మేడే ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకుంటారని ఎనిమిది గంటల పని విధానం కొరకు అమెరికా నగరంలో ప్రారంభమైన కార్మిక సమ్మె ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి నాటి పాలకుల మెడలు ఉంచి ఎనిమిది గంటల పని దినాలు సాధించుకున్న గొప్ప రోజు మేడే అని ఆయన అన్నారు కానీ భారతదేశంలో ఇటీవల కాలంలో అధికారంలో వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం మళ్ళీ పది గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నదని ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగుకోడ్ లుగా కుదించి కార్మిక హక్కులను హరించి వేశారని ఈనాడు కార్మికులకు సంఘం పెట్టుకునే అవకాశాలు లేవని సమ్మె చేసే హక్కు లేకుండా చేశారని అందువల్ల దేశవ్యాప్తంగా ఉన్న సంఘటిత... అసంఘటిత రంగంలోని కార్మికులు ఐక్యమై కేందంలో అధికారం ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాన్ని గద్దె దించిన రోజే కార్మికులకు నిజమైన మేడే అని ఆయన అన్నారు నిన్న పార్లమెంట్లో డీ లిమిటేషన్ బిల్లును మహిళా బిల్లును ప్రవేశపెట్టిన కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వానికి దిమ్మ తిరిగి బొమ్మ కనిపించిందని రానున్న రోజుల్లో కూడా ఇండియా కూటమి చేతిలోఎన్డీఏ కూటమికి పరాభవం తప్పదు అని ఆయన జోష్యం చెప్పారు సమావేశంలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ూా లక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ శీలం రాంబాబు ఉన్నారు.



# రమణారెడ్డిని సన్మానించిన పీసీసీ అధికార ప్రతినిధి జిన్నారెడ్డి




నేరేడుచర్ల:-ఏప్రిల్ 18 మన ప్రజాశక్తి

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణానికి చెందిన న్యాయవాది రెడ్డిమళ్ళ రమణారెడ్డిని పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి జిన్నారెడ్డి శ్రీనివాస రెడ్డి ఘనంగా సన్మానించారు. రమణారెడ్డి ఇటీవల జరిగిన హుజూర్ నగర్ జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలలో అధికార ప్రతినిధిగా ఎన్నికైన సందర్భంగా శనివారం ఆయన స్వగృహానికి వెల్లి శు భాకాంక్షలు తెలిపి పూలమాలలతో, పట్టు శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా జన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధిగా, హైకోర్టు న్యాయవాదిగా హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ కి తన సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానన్నారు. హుజూర్ నాగర్ బార్ అసోసియేషన్ కి 55 ఇంచుల ఎల్ఈడి కలర్ టీవీని అందజేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో నేరేడుచర్ల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంశెట్ల రమేష్ బాబు,మాజీ కౌన్సిలర్ కుంకు శ్రీనివాసరావు, రబ్బాని, బ్యాంక్ సైదులు, ధీరావత్ శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ లో పర్యటించిన ఎం ఎం సి కమిషనర్ వినయ్ క్రిష్ణా రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 18 మన ప్రజాశక్తి

ఉప్పల్ బగాయతులో ఎం ఎం సి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి పర్యటనలో మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని సరైన జాతుల మొక్కలను ఎంపిక చేసి ప్లాంటేషన్ పనులను వేగవంతం చేయాలని సూచించారు నాటిన మొక్కల సంరక్షణ కోసం క్రమబద్ధమైన నీరు పోసే షెడ్యూలు ఏర్పాటు చేయడం నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని యూబీ అధికారులను ఆదేశించారు

# ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ఆదేశాలమేరకు కాలనీ లో పర్యటన



బిఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 18 మన ప్రజాశక్తి

రామంతాపూర్ డివిజన్, ప్రగతి నగర్ కాలనీ లో డ్రైనేజీ సమస్య పరిస్కారానికి మొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పర్యటనలో భాగముగా ఎమ్మెల్యే ఆదేశాలమేరకు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గంథం నాగేశ్వరావు అద్వార్యములో శనివారం ప్రగతి నగర్ లో జలమండలి అధికారులు ( హెచ్ ఎం డబ్ల్యు డ ఎస్ ఎస్ బి ) ,సుప్రజ (డీజీమ్ ), రవీందర్ (ఏ ఈ )పలువురు కాలనీ నేతలతో కలిసి వర్క్ ఎస్టిమేషన్ తీసుకోవటం జరిగింది ...ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు వెంకట్ రెడ్డి (ముఖ్య సలహాదారు ),జగదీశ్వర్ రెడ్డి (ప్రధాన కార్యదర్శి).బిఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్ గౌడ్ ,మనీష్ ,రవి, వినోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .... :



## కాంగ్రెస్ పార్టీ మహిళా వ్యతిరేకి - బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి



**నల్లగొండ,మన ప్రజాశక్తి,ఏప్రిల్ 18:**

మహిళల సాధికారతకు అడ్డంకిగా నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ, ఈరోజు నక్రేకల్ పట్టణం లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారుమహిళల రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తూ, మహిళలకు న్యాయం చేయకుండా కేవలం రాజకీయ లాభాల కోసం మాత్రమే మాట్లాడుతోంది. దేశంలో మహిళలకు సమాన హక్కులు కల్పించాలన్న నిజమైన సంకల్పం కాంగ్రెస్‌కు ఎప్పుడూ లేదని ఈ ఘటన మరోసారి రుజువు చేసింది.

ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీకి చెందిన దిష్టిబొమ్మను దహనం చేసి, తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మహిళల అభివృద్ధికి అడ్డంగా నిలిచే శక్తులపై పోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.బీజేపీ ప్రభుత్వం మహిళల సాధికారత కోసం ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకుంటూ, మహిళల రిజర్వేషన్ బిల్లును అమలు దిశగా తీసుకెళ్తోంది. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, మహిళల ఆశలను వమ్ము చేస్తోంది.

ఈ నిరసన కార్యక్రమంలో పలువురు నాయకులు, మహిళా కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

మహిళల హక్కులను కాపాడేందుకు మా పోరాటం కొనసాగుతుంది.

## ప్రజల మనిషి మన ఆకారపు అరుణ్ పటేల్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 18 మన ప్రజాశక్తి**

నిన్న రాత్రి మాట ఇచ్చిన ప్రకారం ఉదయమే 160 ఎజ ట్రాన్స్ఫారం పెట్టడం జరిగింది
పరమేశ్వర్ రెడ్డి కి అధికారులకు
ధన్యవాదాలు తెలిపిన కాలనీవాసులు

రాత్రి అయినా, పగలు అయినా.. ప్రజల కష్టమే తన కష్టంగా భావించి ముందుండే వ్యక్తి అరుణ్ పటేల్ వెంకట్ రెడ్డి నగర్ కాలనీలోని సాయిరాం స్కూల్ గల్లీ, చారి హాస్పిటల్ ఆపోజిట్ లైన్ ప్రాంతంలో గత రాత్రి కొన్ని గంటలుగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయం తెలిసిన వెంటనే అరుణ్ పటేల్ స్వయంగా అక్కడికి చేరుకుని, విద్యుత్ అధికారులను పిలిపించి సమస్యను పరిష్కరించారు కేవలం తాత్కాలికంగా విద్యుత్ పునరుద్ధరించడమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏ ఈ డీ ఈ తో మాట్లాడి నిన్న రాత్రి ప్రస్తుతం ఉన్న 100 ఎం ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో, అధిక సామర్థ్యం కలిగిన 160 ఎం ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేపించడం జరిగింది.

సమస్య ఏదైనా, సమయం ఏదైనా.. మేమున్నామంటూ భరోసా కల్పిస్తున్న అరుణ్ పటేల్ కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## పీర్జాదిగూడ చెరువులలో దోమల మందు పిచికారీ

### మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసిన తుంగతుర్తి రవి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 18 మన ప్రజాశక్తి**

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, పీర్జాదిగూడ డివిజన్ చెరువులలో ఈరోజు మున్సిపల్ అధికారులు డ్రోన్ సహాయంతో దోమల మందు పిచికారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల దోమలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో దోమల మందు పిచికారీ చర్య కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు అదేవిధంగా, చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించేందుకు టెండర్ ప్రక్రియ పూర్తయ్యిందని, అతి త్వరగా పూర్తిస్థాయిలో శుభ్రపరిచే చర్య తీసుకుంటామని ఎం ఎం సి అధికారులు వెల్లడించారు.

దోమల నివారణ కోసం చేపట్టిన ఈ చర్యలను అభినందిస్తూ ఎం ఎం సి బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ .శైలజ కు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి కృతజ్ఞతలు తెలిపారు అలాగే పీర్జాదిగూడ, మేడిపల్లి, పర్వతపూర్ ఏరియాలో దోమల నివారణకు శాశ్వత పరిస్కారం చూపించాలని మున్సిపల్ అధికారులకు మనవి చేశారు.

ఈ కార్యక్రమంలో డీ ఈ జాహ్నవి ఏ ఈ ఈ మహేష్, ఎంటమాలజిస్ట్ రాంబాబు, ఎస్ ఎఫ్ ఏ నరేష్ తదితర ఎం ఎం సి సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్.ఆర్. మోహన్ నేతృత్వంలో

# దళితరత్న లకు ఘన సన్మానం

### నాచారం వేదికగా సామాజిక సేవకులకు గౌరవ కిరీటం నాచారం సభలో సేవా స్ఫూర్తికి శిరోమానులు భారీగా తరలివచ్చిన నాయకులు, ప్రజలు దళిత రత్నుల సేవలకు ఘన గౌరవం -- సమాజానికి మార్గదర్శకులుగా నిలిచిన పురస్కార గ్రహీతలు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ఏప్రిల్ 18 మన ప్రజాశక్తి**

ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుమూల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హెచ్.ఆర్. మోహన్ ఆధ్వర్యంలో నాచారం డివిజన్‌లో దళిత రత్న అవార్డు గ్రహీతలకు ఘన సన్మాన కార్యక్రమం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. నాచారం లోని లక్ష్మీ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, సామాజిక కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

తెలంగాణలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా దళిత రత్న అవార్డు అందుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు కొరిపాక అంజి మాదిగ, జర్నలిస్టులు ఇడపాక సురేష్, ఎల్ల సంతోష్ కుమార్, తెలంగాణ ఉద్యమకారులు రమేష్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ నాయకులు మనోహర్, విజయ్, కార్మిక సంఘ నాయకులు రమేష్ తదితరులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాన్ని హెచ్.ఆర్. మోన్ సమర్థవంతంగా నిర్వహించగా, వి.ఎస్. ప్రకాష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ జి. కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నూతన కంటి రాజు, మహేష్ యాదవ్, మామిడాల రాజిరెడ్డి, బాలరాజు, గద్ద క్రాంతి కిషోర్, శేఖర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొల్లెపల్లి నరేష్, చిలక నరేష్, సేవాదళ్ నాయకులు ఎండి ఫస్యుద్దీన్, మహిళా నాయకురాలు పూర్ణిమ, యువ నాయకులు మునీర్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హెచ్.ఆర్. మోహన్ మాట్లాడుతూ, దళిత రత్న అవార్డు గ్రహీతలు సమాజానికి మార్గదర్శకులని, అణగారిన వర్గాల అభ్యున్నతికి వారు చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని అన్నారు. బి.ఆర్. అంబేద్కర్ చూపిన సమానత్వ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, యువత సామాజిక సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.ఇతర కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, దళిత రత్న అవార్డు గ్రహీతల సేవలు సమాజంలో సానుకూల మార్పుకు దారి తీస్తున్నాయని ప్రశంసించారు. అణగారిన వర్గాల హక్కుల సాధనలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.

ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్ మాట్లాడుతూ, ఈ అవార్డులు దళిత సమాజానికి ప్రేరణగా నిలుస్తాయని, విద్య, ఐక్యత ద్వారా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు.

దళిత రత్న అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ, ఈ గౌరవం తమపై మరింత బాధ్యతను మోపిందని, సమాజ సేవలో మరింత కృషి చేస్తామని తెలిపారు. నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలుపుతూ, అంబేద్కర్ ఆశయాలను జీవితాంతం కొనసాగిస్తామని పేర్కొన్నారు.

అలాగే సామాజిక సేవకులు లద్ద మల్లికార్జున్, సుధాకర్, ఎండి సాదిక్ తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

ఈ కార్యక్రమం నాచారం డివిజన్‌లో సామాజిక ఐక్యతను మరింత బలపరిచేలా విజయవంతంగా ముగిసింది.

# బస్తీ బాటలో దూసుకెళ్తున్న మహమ్మద్ రఫీక్

### ప్రజల మధ్యకు... సమస్యలపై సూటిగా స్పందించిన మహమ్మద్ రఫీక్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 18 మన ప్రజాశక్తి**





బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ రామంతాపూర్ నెహ్రూ నగర్ విస్తృతంగా పర్యటించారు ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు.

ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు:
దారుణ స్థితిలో ఉన్న రోడ్లు
అండర్ గ్రౌండ్ మంచినీటి ఇబ్బందులు
విద్యుత్ స్తంభాల సమస్యలు

ఈ సమస్యల పై వెంటనే స్పందించిన రఫీక్ సంబంధిత అధికారులతో మాట్లాడి, ఉప్పల్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు "ప్రజల సమస్యల పరిష్కారం మా మొదటి ప్రాధాన్యం" అని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో గంగపుత్ర భాస్కర్ మొగిలి లింగం, లఘుసాని శ్రీనివాస్ గౌడ్, నరసింహ గాయత్రి గౌడ్, వరలక్ష్మి, కేబుల్ అశోక్, ఎండీ షకీల్, ఎండీ నయీమ్, రాజ్ కుమార్, మహేష్, వెంకట్, చోటు బాయ్ సూర్య ఐకాన్, స్వామి మధు, సాయి, ఎండీ సిద్దక్, ముత్యాల రవి తదితరులు పాల్గొన్నారు.

## భ్రమరాంబిక మల్లికార్జున ఆలయ

# నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 18 మన ప్రజాశక్తి**

ఈవో చేతుల మీదుగా వెలుగు గుట్ట శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ముఖ్య అతిథిగా హాజరైన పరమేశ్వర్ రెడ్డి కంది శ్రవణ్ రెడ్డి హబ్సీగూడ డివిజన్ వెలుగు గుట్ట శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం నూతన కమిటీతో టెంపుల్ ఈవో శ్రీకాంత్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన ఆలయ చైర్మన్ గౌరిగే మల్లేష్ మెంబర్లు శ్రీకాంత్ రెడ్డి తేజావత్ రాజు నాయక్ కృష్ణా రెడ్డి గుండు రాజన్న, తేజావత్ జ్యోతి, మారం దిలీప్ కుమార్‌లి లకు అభినందనలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. ఆలయ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు కంది ఆగిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ గన్నారం విజయ్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు గణేష్ నాయక్, జనరల్ సెక్రటరీ ధర్మా నాయక్, లక్ష్మా రెడ్డి, మురలీ కృష్ణ, కిషన్ నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్, సుమన్ నాయక్, గోవర్ధన్ నాయక్, సాల్మన్ బాబు, పి రామా రావు, రవి కుమార్, సీహెచ్ లక్ష్మీ నారాయణ, శ్రీనివాస్ చారి, మామిడాల సంతోష్ రెడ్డి, ఆగం రెడ్డి, జెన్నీ రఘు, విజయ నాయక్ తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో హబ్సీగూడ డివిజన్ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిన్న పార్లమెంట్‌లో ఈ దేశాన్ని కబళించేందుకు చూసిన బీజేపీ కుట్రలను ఈ సందర్భంలో తీవ్రంగా ఖండిస్తున్నాం.

**నల్లగొండ,మన ప్రజాశక్తి,ఏప్రిల్ 18:**

ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు సీఎల్పీ మీడియా సెంటర్ వద్ద మాట్లాడుతూ

ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే విధంగా బీజేపీ చేస్తున్న రాజకీయాలకు దేశ ప్రజలు ఇక మోసపోవడం లేదు.

భారతదేశంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలు ఒకే వేదికపైకి వచ్చి ‘ఇండియా’ కూటమిగా ఏర్పడి బీజేపీకి గట్టి ప్రత్యామ్నాయం చూపిస్తున్నాయి. ఈ కూటమికి నాయకత్వం వహిస్తున్న శ్రీ రాహుల్ గాంధీ గారు మరోసారి తన నాయకత్వాన్ని నిరూపించారు.

డీలిమిటేషన్ అంశాన్ని మహిళా రిజర్వేషన్ బిల్లుతో లేదా ఇతర బిల్లులతో లింక్ చేయడం పూర్తిగా తప్పు.ఇది ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేసే విధంగా ఉంది. అభివృద్ధిలో ముందున్న దక్షిణాది రాష్ట్రాలకు ఈ బిల్లు వల్ల నష్టం కలుగుతుంది.

ఈ అన్యాయాన్ని అడ్డుకోవడానికి దక్షిణాది రాష్ట్రాలన్నీ ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉంది. అందుకే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి రావాలని మన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు పిలుపునిచ్చారు.

ఈ పోరాటంలో తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు బలమైన శక్తిగా పనిచేశారు. శ్రీ రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో ‘ఇండియా’ కూటమి బలంగా ఈ బిల్లును అడ్డుకుంది.

మోదీకి కౌంట్‌డౌన్ మొదలైంది. దక్షిణాది రాష్ట్రాలకు మోదీ అన్యాయం చేయాలని చూస్తుంటే, శ్రీ రాహుల్ గాంధీ గారు, మన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు గట్టిగా నిలబడి ఈ రోజు బిల్లును అడ్డుకోవడం గొప్ప విషయం.

మహిళా రిజర్వేషన్ బిల్లుపై కూడా బీజేపీ వైఖరి స్పష్టంగా లేదు. ఈ బిల్లు విషయంలో బీజేపీ ద్వంద్వనీతి కనిపిస్తుంది. మహిళా బిల్లును అమలు చేయాలనే ఉద్దేశం




లేకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం బిల్లును వాడుకుంటున్న విధానం నిన్న తేటతెల్లమైంది. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి వ్యాఖ్యలే ఈ విషయాన్ని బయటపెట్టాయి. బిల్లు ఆమోదం పొందకపోయినా తమకు నష్టం లేదని చెప్పడం వారి అసలు ఉద్దేశాన్ని వెల్లడిస్తుంది.

దక్షిణాది రాష్ట్రాలను బలహీనపరిచే ప్రయత్నాలను ప్రజలు గట్టిగా తిప్పికొడుతున్నారు. ఈ నేపథ్యంలో ‘ఇండియా’ కూటమి దేశాన్ని రక్షించే శక్తిగా నిలుస్తోంది.

భవిష్యత్తులో కూడా ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి, చిన్న రాష్ట్రాల హక్కులను రక్షించడానికి మా ‘ఇండియా’ కూటమి పోరాటం కొనసాగుతుంది.

తెలంగాణ రాష్ట్రం తరపున, దక్షిణాది రాష్ట్రాల ఐక్యత కోసం కృషి చేస్తున్న శ్రీ రేవంత్ రెడ్డి గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

# బీరప్ప గడ్డ లో 40 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనుల పర్యవేక్షణ



బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 18 మన ప్రజాశక్తి**

బీరప్ప గడ్డ ఏ ఆర్ కె రెసిడెన్సీ నుండి వంజరి నర్సింగరావు ఇంటి వరకు శంకరయ్య కిరాణా దుకాణం వరకు సుమారు 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ శనివారం ఉదయం 8 గంటలకు బస్తీ వాసులతో కలిసి కాంట్రాక్టర్ ని పిలిపించి పనులను మొదలు పెట్టించారు అనంతరం రోడ్డు వెడల్పుని 4.5 మీటర్స్ తగ్గకుండా చూడాలని కాంట్రాక్టర్ కి ఆదేశించడం జరిగింది, అదేవిధంగా రోడ్డు నిర్మాణ సమయం లో బస్తి వాసులకు ఇబ్బంది కలగకుండా త్వరిత గతిన రోడ్డు పనులు పూర్తి చేయాలని బస్తీ వాసులకు కూడా కాంట్రాక్టర్ కి రోడ్డు నిర్మాణ సమయంలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొక్కొండ జగన్, వంజరి నర్సింగ్ రావు, శ్రీనివాస్ యాదవ్ ,పండ్ల కిషన్ తిరుపతి యాదవ, గౌరిగె ఐలేష్ బంటి గౌడ్, బస్తీ పెద్దలు బుచ్చిరెడ్డి సల్ల రాజిరెడ్డి సత్యనారాయణ, శంకరయ్య మొదలగువారు పాల్గొన్నారు

# ప్రభుత్వం రూపొందించిన విధివిధానాల ప్రకారము ధాన్యం సేకరణ చేయాలి.



రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎన్ కోదండ రెడ్డి.



**నల్లగొండ టౌన్,మన ప్రజాశక్తి,ఏప్రిల్ 18:**

ప్రభుత్వం రూపొందించిన విధివిధానాల ప్రకారమే ధాన్యం సేకరణ చేయాలని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎన్. కోదండ రెడ్డి అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం అమ్మిన తర్వాత మిల్లులకు వెళ్లాల్సిన అవసరం లేదని,ఒకవేళ ఎవరైనా రైతులను రైస్ మిల్లులకు పంపిస్తే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.శనివారం రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జాల బావి ,ఎస్ఎల్ బి సీ మార్కెట్ యార్డ్ లో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత అధికారులతో కలిసి తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలలోని ధాన్యపు రాశులు, తేమ, తాలు,తరుగు తదితర వివరాలను తెలుసుకోవడమే కాకుండా ధాన్యాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.అనంతరం రెండుచోట్ల రైతులు, హమాలీలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, అధికారులతో సమావేశాలు నిర్వహించారు. ధాన్యం సేకరణ పాలసీకి విరుద్ధంగా ఎవరు సేకరణ చేయకూడదని, ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని, ఇందుకు సంబంధిత శాఖల అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలులో మిల్లర్ల ప్రమేయం ఉండరాదని ,కొనుగోలు కేంద్రంలో రైతు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు మాత్రమే సంబంధం ఉంటుందని, ధాన్యం అమ్మిన వెంటనే రైతుకు పక్కా రశీదు ఇవ్వాలని, అనంతరం రైతు బ్యాంక్ అకౌంట్లో డబ్బులు జమ చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రం నుండి మిల్లులకు ధాన్యాన్ని పంపించిన తర్వాత మీల్లులకు వెళ్లాల్సిన బాధ్యత అధికారులదేనని, ధాన్యం విషయంలో రైస్ మిల్లర్ల పెత్తనం కుదరదని, గతంలో పద్ధతి చెల్లదని ఆయన స్పష్టం చేశారు. తాలు ,తరుగు ,తేమకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే రైతులు కొనుగోలు కేంద్రంలోనే పరిష్కారం చేసుకోవాలని, మిల్లర్లకు ఏదైనా సమస్య ఉంటే ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు.ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం క్వింటాలకు 45 రూపాయలు మాత్రమే హామాలి చార్జీ తీసుకోవాలని, అంతకుమించి ఎక్కువ వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం సేకరణలో ప్రజాప్రతినిధులు ,అధికారులు రైతులకు ప్రాధాన్యత ఇచ్చి పూర్తిగా సహకరించాలని ఆయన కోరారు. ఎఫ్ సి ఐ గైడ్ లైన్స్ ప్రకారం రబీ ధాన్యం కొనుగోలు కు సంబంధించి తేమ, తరుగు వంటివి కొనుగోలు కేంద్రం లోనే ముందే చూసుకోవాలని, రైతుల సొంత ఖర్చులతో కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువస్తారని, తాలు, తరుగు పేరుతో వారిని ఇబ్బంది పెట్టడం భావ్యం కాదని, శాస్త్రీయంగా మద్దతు ధర వచ్చేలా చూడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కాంటా వేయకముందు తాలూ, తరుగు, తేమ హమాలీ పేరుతో కొనుగోలు కేంద్రాలలో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇకపై ఇలాంటివన్నీ ఉండడానికి వీలులేదని, ధాన్యం సేకరణ విధానాల ప్రకారమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ఎవరైనా తేమ,తరుగు, తాలు పేరుతో రైతులను ఇబ్బందులు పెడితే సహించేది లేదని అన్నారు. ఇకపై ఇలాంటి అన్ని ఆపివేయాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం అని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు, రైతు రుణమాఫీ, ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని తెలిపారు.కాగా పలువురు రైతులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో మిల్లర్లు తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తరుగు, తాలు, తూకం పేరిట అనవసరంగా మిల్లుల వద్ద లారీలను ఆపుతున్నారని, లారీకి 10 క్వింటాళ్ల చొప్పున తరుగు తీస్తున్నారని ,ప్రభుత్వం రైతుల గురించి ఆలోచించాలని కోరారు.రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న మాట్లాడారు.రైతు సంక్షేమ కమిషన్ మెంబెర్ సెక్రెటరీ గోపాల్, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ ,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి ,మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి నాయక్, డిఎస్ఓ, తహసిల్దార్ పరశురాం, మాజీ జెడ్పిటిసి గుమ్మలమోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, ఆదర్శ రైతు రామిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# చనగల రాధాకృష్ణ స్వచ్ఛంద సేవ సంస్థలో అన్నదానం



**కోదాడ,ఏప్రిల్ 18, (ఏప్రిల్ 18 మన ప్రజాశక్తి**

పట్టణంలోని చనగల రాధాకృష్ణ స్వచ్ఛంద సేవ సంస్థ లో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఎస్.కె లిక్కినాబీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చనగల రాధాకృష్ణ స్వచ్ఛంద సంస్థ సభ్యులు , స్వాములు వేముల నాగరాజు.. ఎస్ వెంకటేష్.. తదితరులు పాల్గొన్నారు..



# దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత నేను తీసుకుంటా: సీఎం రేవంత్ రెడ్డి

2023 నాటి మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడితే, దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యతను తాను తీసుకుంటానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల లోపు నాటి మహిళా రిజర్వేషన్‌ను అమలు చేస్తే మద్దతిచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకమన్నది అబద్ధమని పేర్కొన్నారు.ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం కాంగ్రెస్ పెద్దలను కలిసి బిల్లు వీగిపోయినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్ సభలో వీగిపోవడంతో దేశానికి పెద్ద ప్రమాదం తప్పిందని వ్యాఖ్యానించారు. బిల్లు వీగిపోవడం రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాలకు జరిగిన ఓటమి అని అభివర్ణించారు.ఎన్డీయే మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేసిందని ఆరోపించారు. దక్షిణ భారతదేశానికి జరిగే అన్యాయాన్ని అడ్డుకుంటామని అన్నారు. మహిళా రిజర్వేషన్లను చిన్న సవరణలతో అమలు చేయవచ్చని అన్నారు. బీజేపీకి 400కు పైగా సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చేదని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని పునరుద్ఘాటించారు.సోమవారం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ఏర్పాటు చేసి కేవలం మహిళా రిజర్వేషన్ బిల్లును మాత్రమే పెడితే ఇండియా కూటమి ఏకగ్రీవంగా మద్దతిచ్చేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత తనదేనని తెలిపారు. మహిళా రిజర్వేషన్లలో కూడా ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ కోటాలు ఉండాలని కోరారు. డీలిమిటేషన్ పేరుతో ఉత్తరాది, దక్షిణాది మధ్య చిచ్చుపెట్టవద్దని ముఖ్యమంత్రి కోరారు. డీలిమిటేషన్ పేరుతో లోక్ సభ సీట్లను 850కి పెంచి బీజేపీ శాశ్వతంగా అధికారంలో ఉండాలనే కుట్ర చేసిందని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీకి రాజకీయాల కంటే దేశమే ముఖ్యమని రేవంత్ రెడ్డి అన్నారు. మహిళా రిజర్వేషన్లను అమలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందిరాగాంధీ వంటి గొప్ప నేతలు కాంగ్రెస్ పార్టీ తరఫున దేశాన్ని నడిపించారని, బీజేపీ నుంచి ఇప్పటి వరకు మహిళ పార్టీ అధ్యక్షురాలు కాలేదని విమర్శించారు. ప్రతి విషయంలో కాంగ్రెస్ పార్టీ మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిందని రేవంత్ రెడ్డి అన్నారు.

# గుండెపోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత--జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.

**నల్లగొండ టౌన్,మన ప్రజాశక్తి,ఏప్రిల్ 18:**



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో ఆకస్మికంగా మరణించిన పోలీస్ హెడ్ కానిస్టేబుల్ నజీరుద్దీన్ కుటుంబానికి తెలంగాణ పోలీస్ శాఖ తరపున ఆర్థిక సహాయం అందజేయబడింది.తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, హైదరాబాద్ గారి ఆదేశాల మేరకు, విధుల్లో ఉండగా మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ పోలీస్ విధవ నిధి ద్వారా మొత్తం రూ.1,00,000 (ఒక లక్ష రూపాయలు) మంజూరు చేయబడింది.

ఈ నిధి నుండి మంజూరైన చెక్కును, మిర్యాలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో పనిచేసిన హెడ్ కానిస్టేబుల్ నజీరుద్దీన్ సతీమణి షాహినా బేగం గమకి, నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది తమ విధుల్లో ప్రజల భద్రత కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, అలాంటి సిబ్బంది సేవలను ప్రభుత్వం ఎల్లప్పుడూ గౌరవిస్తుందని తెలిపారు. విధుల్లో ఉండగా మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని, వారి సంక్షేమం కోసం పోలీస్ శాఖ నిరంతరం సహకారం అందిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ షబ్బీర్,పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.